కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
ఆదివారం 04, జూన్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## అన్నపూర్ణ గా వెలుగొందుతున్న

# తెలంగాణ

- సత్తుపల్లిలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో కలిసి రైతు దినోత్సవ వేడుకల్లో భాగంగా సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్
- దశాబ్ది ఉత్సవాల్లో వెల్లువలా తరలివచ్చిన రైతాంగం

వనం నాగయ్య, జూన్03-కెరటం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని రెండవ రోజు సత్తుపల్లిలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో రైతు దినోత్సవ సందర్భంగా సుమారు 250 ట్రాక్టర్లతో, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలుపుతూ శకటాలతో సత్తుపల్లి మండలంలోని కొత్తూరు రైతు వేదిక వద్ద నుండి కాకర్లపల్లి రైతు వేదిక వరకు సత్తుపల్లి పట్టణం మీదిగా భారీ ర్యాలీని చేపట్టారు. రైతు సంక్షేమ పాలన అందిస్తున్న కేసీఆర్ కి మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో రైతులతో, స్థానిక ఎమ్మెల్యే సండ్ర తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మిగతా 2లో..





## సురక్షా దినోత్సవ్ ర్యాలీని విజయవంతం చేయండి

5లో

- పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్

## రైతు దినోత్సవంలో ఎమ్మెల్యే కందాళకు చేదు అనుభవం..

2లో






# అన్నపూర్ణ గా వెలుగొందుతున్న తెలంగాణ



(మొదటి పేజీ తరువాయి..)

మధుసూదన్ పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వ్యవసాయ ఉత్పత్తులతో అలంకరించిన ట్రాక్టరు, బతుకమ్మ , 200 అడుగుల తెలంగాణ రాష్ట్ర రధసారదులు కే.సి. ఆర్, కే.టి. ఆర్ ల చిత్ర పటాలు ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. రైతు దినోత్సవ వేడుకలు సందర్భంగా కొత్తూరు రైతు వేదికను సుందరంగా అలంకరించి రైతువేదిక వద్ద నవధాన్యాలతో (కందులు, పెసలు, ఉలవలు, నువ్వులు, అలసందలు, బొబ్బర్లు, మినుములు, వరి ధాన్యం, శెనగల) రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాన్ని, కేటీఆర్, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి , సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య చిత్రపటాలను చిత్రీకరించారు ఈ కళాకారులను ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ శాలభతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు.

అనంతరం కొత్తూరు రైతు వేదిక, కాకర్లపల్లి రైతు వేదిక సమావేశంలో రైతు వేదికలో రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ వల్ల తెలంగాణ రాష్ట్రం దానే భాండాగారంగా తయారైందని, రైతులకు సాగునీరు, త్రాగునీరు, అందించే లక్ష్యంతో మిషన్ భగీరథ , మిషన్ కాకతీయ, తోపాటు సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 6700 మంది రైతుబంధు అందించిన ఘనత ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలు ప్రజలందరికీ శ్రీరామరక్షక నిలిచాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ,గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో రైతు సంక్షేమ పాలనగా కొనసాగిస్తున్న తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరోసారి రైతన్నకు క్షుణ్ణంగా వివరించారు. రానున్న రోజుల్లో రైతన్న రామరాజ్యం కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ని తెలంగాణ రైతులంతా అండగా నిలిచి ముఖ్యమంత్రి కేసీఆర్ కి స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి ఘనవిజయాన్ని అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ ఒగ్గు విజయలక్ష్మి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, ఎంపీపీ దొడ్డ హైమావతి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, స్థానిక కల్లూరు ఆర్ డి ఓ సూర్యనారాయణ, ఎమ్మార్వో టి శ్రీనివాసరావు, ఎంపీడీవో సుభాషిని, అగ్రికల్చర్ ఏడిఏ యు. నరసింహారావు, ఏవో శ్రీనివాసరావు, ఏఈఓ స్వాతి, కాకర్లపల్లి సర్పంచ్ కంచర్ల రమాదేవి, జెడ్పిటిసి సభ్యులు కూసం పూడి రామారావు, సత్తుపల్లి సొసైటీ చైర్మన్ చల్లగుళ్ళ కృష్ణయ్య, కాకర్లపల్లి సొసైటీ చైర్మన్ తుంబూరు శ్రీరాంప్రసాద్, కాకర్లపల్లి సొసైటీ స్థలదాత కంచర్ల సత్యనారాయణ, గోపాలమిత్ర సంఘం సభ్యులు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సత్తుపల్లిలో అంబరాన్నంటిన సంబురాలు

**- వెల్లువలా తరలివచ్చిన రైతాంగం**
**- ప్రభుత్వానికి, రైతులకి వారదిగా సండ్రన్న**
**- ఉత్తమ రైతులను సన్మానించిన ఎమ్మెల్యే సండ్ర, ఎమ్మెల్సీ తాత మధు**
**-రైతుల నేస్తం సండ్ర**

సత్తుపల్లి, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సత్తుపల్లిలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో రైతు దినోత్సవ సందర్భంగా 250 ట్రాక్టర్లతో, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలుపుతూ సేకటాలతో సత్తుపల్లి మండలంలోని కొత్తూరు రైతు వేదిక వద్ద నుండి కాకర్లపల్లి రైతు వేదిక వరకు సత్తుపల్లి పట్టణం మీదిగా భారీ ర్యాలీని చేపట్టారు. ర్యాలీలో వ్యవసాయ ఉత్పత్తులతో అలంకరించిన ట్రాక్టరు, బతుకమ్మ , 200 అడుగుల తెలంగాణ రాష్ట్ర రధసారదులు కే.సి.ఆర్, కే.టి.ఆర్ల చిత్రపటాలు,రైతుల నేస్తం సండ్ర చిత్రపటం ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. ర్యాలీలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గారు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ గారు పాల్గొన్నారు. రైతు దినోత్సవ వేడుకలు సందర్భంగా కొత్తూరు రైతు వేదికను సుందరంగా అలంకరించి రైతు వేదిక వద్ద నవధాన్యాలతో (కందులు, పెసలు, ఉలవలు, నువ్వులు, అలసందలు, బొబ్బర్లు, మినుములు, వరి ధాన్యం, శెనగల) రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ గారి చిత్రపటాన్ని, కేటీఆర్ గారి, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి గారి, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య గారి చిత్రపటాలను చిత్రీకరించారు.



## రైతు దినోత్సవంలో కందాళకు చేదు అనుభవం

**రుణమాఫీపై ఎమ్మెల్యేను నిలదీసిన రైతులు చేసేదిలేక వెనుదిరిగిన కందాల**

నేలకొండపల్లి , జూన్3-కెరటం న్యూస్ :

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు రైతు దినోత్సవంలో ఎమ్మెల్యే కందాలకు చేదు అనుభవం ఎదురయింది. మండలంలోని మంగ్రాజుపల్లి క్లస్టర్ రైతు వేదిక నందు శనివారం జరిగిన రైతు దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే కందాల పాలొన్నారు. ఈ సందర్భంగా సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ప్రసంగానికి స్థానిక రైతులు అడ్డు తగిలారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యేను నిలదీశారు. తాము అధికారంలోకి వస్తే లక్షరూపాయల



రైతు రుణమాఫీ ఫైలుపై మొదటి సంతకం పెడతామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఐదేళ్లు పూర్తికావస్తున్న పట్టించుకోకపోవడం రైతులను నిలువునా మోసం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఏం చేశారని రైతు సంబరాలు చేస్తున్నారని ప్రశ్నించారు. రైతాంగం విత్తనాలు నాటింది మొదలు పంట అమ్ముకునే వరకు అనేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాదుడే లేడని వాపోయారు. విత్తనాలలో కల్తీ, పురుగుమందులలో కల్తీ, చివరకు అనేక వ్యయ ప్రయాసల కోర్చి అన్నింటిని అధిగమించి పంట పండిస్తే అకాల వర్షంతో తడిసి ముద్దయి తీవ్ర నష్టం వాటిల్లిన తగిన పరిహారం అందించడంలో ప్రభుత్వ విఫలమైందని విమర్శించారు. పండిన కొద్దోగొప్పో పంట ఉత్పత్తులను అమ్ముకునేందుకు సరైన మద్దతు ధరలు కల్పించని పాలకులు రైతు దినోత్సవం పేరుతో సంబరాలు ఎందుకు అంటూ ఓ రైతు మండిపడ్డారు. రైతు ఆవేదనను అర్థం చేసుకున్న తోటి రైతులంతా పదం కలపడంతో చేసేది లేక ఎమ్మెల్యే కందాల అక్కడ నుండి వెనుతిరగడం అర్థం లేని రైతు సంబరాలకు అద్దం పడుతుంది. సాక్షాత్తు ఎమ్మెల్యేని రైతులు ప్రశ్నిస్తున్న అక్కడికి వచ్చిన అధికారులు, అధికార ప్రజాప్రతినిధులు, సిబ్బంది రైతులను సముదాయించే ప్రయత్నం కూడా చేయకపోవడం గమనార్హం.

## తహశీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు పరిశీలన

ఖమ్మం, జూన్ 3-కెరటం న్యూస్:

రఘునాధపాలెం మండల తహశీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి శనివారం పరిశీలించారు. రూ. 50 లక్షలతో పోలీస్ స్టేషన్, రూ. 50 లక్షలతో నిర్మిస్తున్న తహశీల్దార్ కార్యాలయాల నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావచ్చినట్లు ఆయన అన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సంబరాలు జరుకునే విధంగా 10వ తేదీన జరుపతలపెట్టిన సుపరిపాలన దినోత్సవంలోగా నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభించుకుని ఇక్కడి నుండే సేవలు అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. ఆయా సేవలు పొందడానికి వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా, చెట్లు, టాయిలెట్స్, త్రాగు నీరు, పార్కింగ్, వేచిఉండే గదిలో ఫ్యాన్స్ ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఏసీపీ రామోజీ రమేష్, పీఆర్ డిఇ శ్రీనివాసరావు, తహశీల్దార్ నర్సింహారావు, జడ్పీటిసి ప్రియాంక, ఏఇ ఆదిత్య రాజ్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

నేలకొండపల్లి , జూన్3-కెరటం న్యూస్ :

అనుమానాస్పద స్థితిలో యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం మండలంలోని పైనంపల్లి గ్రామంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గురుస్వామి(20) అనే యువకుడు కుటుంబ కలహాల నేపథ్యంలో అనుమానాస్పద స్థితిలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై జి ప్రవంతి ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# రైతు కష్టాలు దగ్గరగా చూశా

## నాడు రైతుల కష్టాలకు అంతు లేదు.. నేడు వ్యవసాయం పండుగే... రైతులతో కలసి నామ సహపంక్తి భోజనాలు



**బోనకల్, జూన్ 03, కెరటం న్యూస్**

నేనూ పల్లెటూరిలోనే రైతు కుటుంబంలో పుట్టాను... చిన్నప్పటి నుంచి రైతు కష్టాలు, నష్టాలు, కన్నీళ్లు చాలా దగ్గరగా చూశాను...కేసీఆర్ సూపరిపాలన నేడా పరిస్థితి తెలంగాణా లో మటుమాయమైందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు. బోనకల్ మండలం రాయన్నపేట గ్రామంలోని రైతు వేదికలో శనివారం జరిగిన రైతు దినోత్సవం లో ఎంపీ నామ రైతులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రైతులనిద్దేశించి మాట్లాడుతూ ఒకనాడు తెలంగాణాలో సాగు,తాగు నీరు, కరెంట్ లేక అనేక రూపాల్లో పోరాటాలు చేశామని, సబ్ స్టేషన్ల వద్ద ధర్నాలు చేశామన్నారు. కానీ కేసీఆర్ సీఎం అయిన ఈ 10 ఏళ్లలో యావత్ తెలంగాణా మొత్తం అభివృద్ధితో నిండి పోయిందన్నారు. అన్ని రంగాలు ముఖ్యంగా రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగిందన్నారు.రైతు బంధు, రైతు బీమా, 25 గంటల ఉచిత కరెంట్ వంటి చారిత్రాత్మక పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. నేడు ఇంత అభివృద్ధి జరగబట్టే యావత్ దేశం కేసీఆర్ వైపే చూస్తుందన్నారు.తెలంగాణా తరహా అభివృద్ధి మాడల్ ను పక్క రాష్ట్రాలు కోరుకుంటున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా 47 వేల చెరువులను బాగు చేసుకోవడంతో పెద్ద ఎత్తున నీటి నిల్వలు పెరిగి, ఎండాకాలం లో సైతం పుష్కలమైన నీటితో చెరువులు కళకళలా డున్నాయని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు చరిత్రలో నిలిచిపోతుందన్నారు.సీతారామ ప్రాజెక్టు పూర్తి అయితే యావత్ తెలంగాణా లో మరిన్ని పంటలు పండించుకోవచ్చన్నారు .రానున్న ఎన్నికల్లో కేసీఆర్ కు మరింత అండగా ఉండి , మూడోసారి సీఎం గా చేసుకొని, మరింత అభివృద్ధికి చేయుతనివ్వాలని నామ నాగేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు జీనుగు విత్తనాలను నామ పంపిణీ చేశారు. అనంతరం రైతు వేదికలోనే ఎంపీ నామ రైతులతో కలసి సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు , జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, నాయకులు మోరంపూడి ప్రసాద్, యం. రమేష్, శ్రీయుతులు కిన్నెర వాణి,కిన్నెర పాపారావు , జంగా రవి, మారతమ్మ, కర్నాటి రామకోటేశ్వరరావు, తూము రోషన్ కుమార్ , కొండలరావు, రామడుగు రమేష్ ,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

**చింతకాని మండలంలో..**

చింతకాని , లచ్చగూడెం, జగన్నాధపురం, నాగులవంచ లలో జరిగిన రైతు దినోత్సవం కార్యక్రమాల్లో కూడా ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొని, రైతులతో కలసి మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులకు స్వయంగా తానే భోజనాలు వడ్డించి, రైతులతో మాట్లాడారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఉన్నం వెంకన్న ఆశయాలను సాధిస్తాం : సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**



ప్రగతిశీల యువజన సంఘం తిరుమలాయపాలెం మండల నాయకులు గోపాలపురం నివాసి కామ్రేడ్ ఉన్నం వెంకన్న 16 వర్ధంతి సభను సిపిఐ ఎంఎల్ ప్రజాపందా ఆధ్వర్యంలోఆదివారం జూన్ మూడో తేదీన నిర్వహించడం జరిగింది. ఉన్న వెంకన్న స్థూపం మీద ఎర్రజెండా ఎగరేసి పుష్పగుచ్చాలంటే ఘనంగా నివాళులర్పించారు. పార్టీ జిల్లా నాయకులు సి వై పుల్లయ్య,కమ్మ కోమటి నాగేశ్వరరావు, ఆర్ శివలింగం మాట్లాడుతూ, ఉన్న వెంకన్న యువకుడుగా ఉండి ప్రజా పోరాటాలలో తన శక్తి మేరకు పాల్గొన్నాడని, సొంత పని కంటే విప్లవ పార్టీ యొక్క పని ముఖ్యమైనదిగా భావించి క్రమం తప్పకుండా పార్టీ కార్యక్రమాలలో పాల్గొనేవాడని వారన్నారు.. 2008లో ఖమ్మంలో రోడ్డు ప్రమాదంలో అకాల మృతి చెందినాడని, సారా వ్యతిరేక విద్యమంలో చురుకుగా పాల్గొన్నారనీ ఆయన కోరుకున్న సమ సమాజం స్థాపన జరిగే వరకూ ప్రజలందరూ కూడా విప్లవోద్యమంలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.ఉన్నం వెంకటేశ్వర్లు పరిక పల్లి మధు, గ్రామ సర్పంచ్ గడికొప్పుల రాజు, దాసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు కనీస వేతనం రూ. 600 ఇవ్వాలి

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి వ్యకాస పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ యర్రా శ్రీను డిమాండ్

**ఖమ్మం రూరల్ , కెరటం న్యూస్**



ఉపాధి కార్మికులకు రోజుకు కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని,సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని,పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ యర్రా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.మండలంలోని మంగళ గూడెం గ్రామంలో ఉపాధి హామీ పని జరుగుతున్న ప్రదేశాలను వ్యకాస ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉపాధి పని ప్రదేశాల్లో టెంట్లు ఏర్పాటు చేయాలని,మంచినీటి సౌకర్యం కల్పించాలని,ఉపాధి కార్మికులకు బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు ఉచితంగా అందజేయాలన్నారు.మండుటెండలో పనిచేసిన రోజుకు 100 రూపాయలు కూడా రావడం లేదని ఉపాధి కూలీలు వ్యకాస సంఘం నాయకులు ముందు అసంతృప్తి వ్యక్తం చేశారు.ఉపాధి కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సంఘం ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయాలు ముట్టడిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, నాయకులు కొప్పుల రామయ్య,కొప్పుల జనార్ధన్, ఉపేందర్, మద్ది వెంకటరెడ్డి,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## రెబ్బవరంలో జామయల్ తోట దగ్ధం

**వైరా, కెరటం న్యూస్**

వైరా మండలం రెబ్బవరం గ్రామంలో ప్రమాదవశాత్తు వల్లభి శ్రీనివాసరావు అనే రైతు నాలుగు ఎకరాలు జమయల్ తోట కాలిపోవడం జరిగింది .జామాయిల్ తోట కాలిపోతున్న విషయం తెలుసుకున్న రైతు శ్రీనివాసరావు అక్కడికి వెళ్లి అగ్ని మాపక సిబ్బంది కి సమాచారం అందించడంతో సిబ్బంది అక్కడికి వచ్చి మంటలు అర్పారు. సుమారు మూడు లక్షల వరకు నష్టం జరిగిందని రైతు శ్రీనివాసరావు తెలిపారు

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## వ్యవసాయ శాఖ అధికారి బాలబత్తుల షిరిణ్మయి ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

రైతు సంక్షేమమే ప్రభుత్వ దేయమని రామన్నపేట క్లస్టర్ వ్యవసాయ శాఖ అధికారి బాలబత్తుల షిరిణ్మయి అన్నారు. తెలంగాణా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రామన్నపేట క్లస్టర్ పరిధిలో వ్యవసాయ శాఖ అధికారి ఏఈఓ బాలబత్తుల షిరిన్మయి ఆధ్వర్యంలో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రైతు వేదికను మంగలతోరణాలు, పూలమాలలతో అందంగా అలంకరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు సంక్షేమం కొరకు రైతుబంధు, రైతు భీమా పథకాలను ప్రవేశ ఆడుకుంటున్న నేపద్యంలో రైతులు రామన్నపేట గ్రామంలో ట్రాక్టర్ పై ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం తెలంగాణా సంస్కృతి ప్రతి బింభించెలా రైతులు కోలాటం, బోనాలతో రైతువేదిక వరకు ప్రదర్శన నిర్వహించారు. ఆ తరువాత రైతు సదస్సు నిర్వహించారు. రైతులకు అందుతున్న సంక్షేమ ఫలాలు ప్రభుత్వం అందిస్తున్న సాయంపై రైతు కుటుంబాలకు అధికారులు వివరించారు. రైతులకు త్వరలో నిర్వహించనున్న వానాకాలం పంటల సాగు మెళకువల గురించి ప్రత్యేక అధికారి అరుణకుమారి వివరించారు. అనంతరం రైతులకు జీలుగులు పంపిణీ చేశారు. అంతకుముందు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రసంగాన్ని రైతులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా రైతులు రైతు వేదికలో సహపంక్తి భోజనాలు చేశారు. ఆద్యంతమూ పండుగ వాతావరణంలో 800మంది రైతులు పాల్గొని రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బి నిరంజన్, జే హుస్సేన్, పిఏసీఎస్ డైరెక్టర్ టి శ్రీను, ఆర్బిఎస్ఎస్ మండల సభ్యులు సఫియ, గుత్తా నరేష్, టి మంగయ్య, గ్రామ కో-ఆర్డినేటర్లు టి వెంకటేశ్వర్లు, రైతులు సైదులు, బోజడ్ల సూర్యం తదితరులు పాల్గొన్నారు.






## 5న కలెక్టరేట్ వద్ద ధర్నా

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఉపాధి సమస్యలను పరిష్కరించాలని జూన్ ఐదున కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయాలని వామపక్ష వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మంజిల్లా కమిటీల సంయుక్త సమావేశం గిరిప్రసాద్: భవన్లో శనివారం జరిగింది, యర్రా శ్రీనివాస్ అధ్యక్ష తన జరిగిన సమావేశంలో బికెఎంయు జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు, ఏఐఏడబ్ల్యూయు జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంలో సమస్యలు పరిష్కరించాలని జూన్ ఐదున కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. బిజెపి అధికారంలోకి వచ్చాక ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు యేటా బడ్జెట్లో కేటాయింపులు తగ్గిస్తుందన్నారు. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని బడ్జెట్లో రూ. 2.64 వేల కోట్లు కేటాయించాలని, కార్పోరేషన్, మున్సిపల్ పట్టణాల్లో ఉపాధి పనులు ప్రవేశపెట్టాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని, పని ముట్లను ప్రభుత్వమే. ఇవ్వాలని, కూలీలకు బీమా ప్రభుత్వమే చెల్లించాలని వంటి డిమాండ్ల సాధన కోసం కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గన్యా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్రస్థాయి వైద్య విజ్ఞానిక శిక్షణ తరగతులు ప్రారంభం




**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఈరోజు నుండి ఈ నెల 7 వరకు ఖమ్మం జిల్లాలో జరుగుతున్నాయి. ఈ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల ప్రారంభ సభకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయకార్యదర్శి దమెర కిరణ్ మరియు వ్య కా సా జిల్లా కార్యద్శి పొన్నం వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ శిక్షణ తరగతుల ప్రారంభ సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఈరోజు భారతదేశంలో ప్రతి ఒక్క విద్యార్థికి శాస్త్రీయ ఆలోచన అనేది తప్పనిసరిగా అవసరమని తెలియజేశారు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం విద్యా విధానంలో అనేక మార్పులు చేపడుతూ చరిత్రను వక్రీకరిస్తూ వాస్తవాలను కప్పిపుచ్చుకుంటు అపోహలను మాత్రమే విద్యార్థులకు అందజేయడానికి ప్రయత్నం చేస్తుందని తెలియజేశారు. దేశంలోనే ఖ్యాతి పొందిన విశ్వవిద్యాలయాలు నూతన విద్యా విధానం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది, ఈ విధంగా గనుక కేంద్ర విశ్వవిద్యాలయాల్లో నూతన విద్యా విధానంలో అనేక అవాస్తవ కోర్సులు మరియు సబ్జెక్టులను జోడిస్తూ విద్యార్థులకు వాస్తవానికి దూరంగా ఉంచడానికి ప్రయత్నం చేస్తుందని తెలియజేశారు. రానున్న రోజుల్లో దేశాన్ని మార్చేది విద్యార్థులు కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి వైజ్ఞానిక శాస్త్రీయ ఆలోచనలను పెంచుకోవాలని వాటిని తమ విద్యాలయాలలో చదువుతున్న స్థలాలలో పెంపొందించడం కోసం వారు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు ముఖ్యంగా ఎస్ఎఫ్ఐ రంగంలో పనిచేస్తున్నటువంటి విద్యార్థులకు ఈ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని మరియు వారి యొక్క మేదస్సును పెంచుకోవడం కోసం ఈ శిక్షణ తరగతులను ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ వర్మ రాష్ట్ర సహాయ కార్యదర్శి మిస్రీన్ సుల్తానా ,రాష్ట్ర సహయ కార్యదర్శి బి. వీరభద్రం ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి.ప్రవీ ణ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రశాంత్ శైలజ ఖమ్మం నగర్ నాయకులు తరుణ్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణ తరగతులకు ఉమ్మడి ఖమ్మం ఉమ్మడి నల్గొండ ఉమ్మడి వరంగల్ ఉమ్మడి సూర్యపేట జిల్లా నుండి 200 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

# మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలి

**జిల్లా మైనార్టీ అధ్యక్షులు ముజాహిద్ హుస్సేన్**

**నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మొహమద్ జావిద్**

**ఖమ్మం నగరం లో భారీ బైక్ ర్యాలీ**

**డీఆర్ ఓ కు వినతి పత్రం అందజేత**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**




ఖమ్మం నియోజకవర్గం తుమ్మల గడ్డ మసీదు వద్ద నుంచి శనివారం ఖమ్మం నగర మైనారిటీ సెల్ అధ్యక్షుడు అబ్బాస్ బెగ్ గారి ఆధ్వర్యంలో ఈరోజు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ గారు జెండా ఊపి ప్రారంభించారు ముఖ్య అతిథిగా ఖమ్మం నగర అధ్యక్షుడు పిసిసి మెంబర్ మహమ్మద్ జావిద్ గారు మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లలో ముస్లింలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అమలును నిలిపివేసిందన్నారు. మైనారిటీ సంక్షేమానికి కాంగ్రెస్ పదేళ్లలో రూ.1200 కోట్లు ఖర్చు చేసిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో మైనారిటీ సంక్షేమానికి రూ.12 వేల కోట్లు కేటాయించిందని ఇఫ్తార్ పార్టీలో కేసీఆర్ పేర్కొన్నారు.మొత్తం బడ్జెట్ పరంగా మైనారిటీలకు నిధుల కేటాయింపును సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బడ్జెట్ రూ.85,000 కోట్లు. నేడు రాష్ట్ర బడ్జెట్ రూ.2.56 లక్షల కోట్లకు చేరుకుంది. రెండు తెలుగు రాష్ట్రాలకు కలిపి బడ్జెట్ రూ.5.56 లక్షల కోట్లు. తెలంగాణ జనాభాలో మైనార్టీలు 14 శాతం ఉన్నారని, అయితే బడ్జెట్లో కేవలం రూ.2,200 కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. మైనారిటీ సంక్షేమంపై కేసీఆర్ నిజంగా సీరియస్ గా ఉంటే మొత్తం బడ్జెట్ లో 14 శాతం మైనార్టీ సంక్షేమానికి కేటాయించి ఉండాల్సింది. ఇఫ్తార్లో ముస్లింల చెవులు రిక్కించే ప్రయత్నం చేసి జాతీయ ంా జ క ీ య ా ా ల ో ్ల పా లుు వ ం చ ు కో వా ల న్న అజెండాను ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు కల్పిస్తున్న 4శాతం రిజర్వేషన్లను 3శాతానికి కుదించినా నేటికీ అధికారికంగా స్పష్టత రాలేదన్నారు. మైనార్టీల విద్య, ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ తీసుకుంటున్న చర్యలను కొనసాగించడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందన్నారు మ్మిదేళ్లుగా పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకాల అమలు నిలిచిపోయింది. ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేయడం వల్ల చాలా మైనారిటీ కాలేజీలు మూతపడ్డాయి. మహ్మద్ జావేద్ మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లలో ముస్లింలు విద్యాప రంగా, ఆర్థికంగా పెద్దఎత్తున నష్టపోయారని, ఇందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత వహించాలన్నారు. ఇస్లామిక్ సెంటర్ కు నేటికీ భూమి కే టా ంుు ం చ లే ద న్నా రు. అజ్మీర్లో రుబాత్ నిర్మాణం, దర్గా జహంగీర్ పిరాన్ అభివృద్ధి హామీలు నెరవేరలేదు.కెసిఆర్ ప్రభుత్వం మైనారిటీ లకు 12శాతం శాతం రిజర్వేషన్ కల్పించాలి అని కోరుతూ ఖమ్మం నగరం లో భారీ బైక్ ర్యాలీ చేపట్టి ఖమ్మం నూతన్ కాలెక్టరెట్ వరకు ర్యాలీ ద్వారా వెళ్లారు అనంతరం డిర్ఓ గారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర సేవా అధ్యక్షులు సయ్యద్ గౌస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమూద్, రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రెటరీ బిహెచ్ రబ్బాని, సీనియర్ నాయకులు ముజాహిద్, వసీం, ఇబ్రహీం, జానీ, జాఫర్, బుడన్, రియాజ్, మునీర్, సర్దార్, కార్పొరేటర్లు మల్లీ వెంకటేశ్వర్లు, పలువైన చంద్రం తదితరులు పాల్గొన్నారు



# ప్రజానాయకుడు పెద్ద సైదారెడ్డి

**పొంగులేటి నివాళులు**

**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

రామకృష్ణాపురం గ్రామ మాజీ సర్పంచి కురుకుంట్ల పెద్ద సైదారెడ్డి తన జీవితాంతం పెద ప్రజలకు అండగా నిలిచి, ప్రజా నాయకునిగా తరగని కీర్తిని పొందారని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి చింతకాని మండలంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కిష్టాపురం, రామకృష్ణాపురం గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాలలో జరిగిన పలు శుభకార్యక్రమాలలో పాల్గొన్నారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ప్రధానంగా రామకృష్ణాపురం లో దివంగత నేత పెద్దసైదారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, సైదారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పెద్దసైదారెడ్డి రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుతూ... నేటి తరానికి సైదారెడ్డి ఆదర్శనీయమని అన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, డాక్టర్ కోట రాంబాబు, కన్నెబోయిన సీతారామయ్య, కిలారు మనోహర్, ఎల్. హనుమంతరావు, బూరుగడ్డ లక్ష్మీనారాయణ, గుడిపాటి ఆనందరావు, కోలేటి సూర్యప్రకాష్ రావు, వలమల నాగేశ్వరరావు, కన్నెబోయిన కుటుంబరావు, రవీందర్ రెడ్డి, శెట్టి మోహన్ రావు, పిన్నెల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.





# సురక్షా దినోత్సవ్ ర్యాలీని విజయవంతం చేయండి

## పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని రేపు (ఆదివారం)నిర్వహించే "సురక్షా దినోత్సవ్" ర్యాలీని ప్రజల విస్తృత భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. పోలీస్ అధికారులతో శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖ ద్వారా జరుగుతున్న రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ ర్యాలీ నగరంలోని సర్దార్ వల్లభాయి పటేల్ స్టేడియం నుండి ప్రారంభమై శ్రీశ్రీ సర్కిల్ మీదుగా యూటర్న్ తీసుకొని విఆర్కే సిల్క్, ఇల్లందు క్రాస్ రోడ్డు, జెడ్పీ సెంటర్ ,అదిత్య థియేటర్ ,చెరువు బజార్ ,చర్చికంపౌండ్, పోలీస్ కమిషనర్ కార్యాలయం , మార్కెట్ రోడ్డు, గాంధీచౌక్, పీఎస్ ఆర్ రోడ్డు ,కాల్వోడ్డు, నయాబజర్, మయూరి సెంటర్ ,పాత బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన సభ ప్రాంతానికి



చేరుకుంటారు. ర్యాలీలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు ప్రతిభ విజయాలకు సంబంధించి ఈ ర్యాలీ లో వివరించడం జరుగుతుందని తెలిపారు. పెట్రో కార్, బ్లూ కోర్స్, డయల్ 100, పోలీసు సాంకేతికత, సైబర్ సెక్యూరిటీ, కమ్యూనిటీ కార్యక్రమాలు, షీ టీమ్స్, భరోసా సెంటర్, పాస్పోర్ట్ వెరిఫికేషన్, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, పోలీసు ప్రజల సత్సంబంధాలు, స్నేహపూర్వక పోలింగ్, నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం, కోర్టు మానిటరింగ్, పోలీసు పని విభాగాలు, పోలీసు కమ్యూనికేషన్ వ్యవస్థ మొదలగు అంశాలపై పౌరులకు వివరించడం జరుగుతుందన్నారు. ర్యాలీ ఆనంతరం అదేరోజు సాయంత్రం జెడ్పీ సెంటర్ నుండి పోలీస్ బ్యాండ్ తో మయూరి సెంటర్ వరకు పాదాయత్ర ఉంటుందని తెలిపారు. ఆనంతరం సాయంత్రం పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్ తెలంగాణ సాంప్రదాయాన్ని సంస్కృతిని ప్రతిబింబించే విధంగా కళాకారులతో ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమం అనంతరం సామూహిక భోజనాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో పౌరులు, ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు, ఉద్యోగులు స్వచ్ఛందంగా పాల్గొనాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్ర బోస్ , ట్రైనీ ఏఎస్పీ అవినాశ్ కుమార్, ఏసీపీ రామోజీ రమేష్, గణేష్,, ప్రసన్న కుమార్, వెంకటస్వామి పాల్గొన్నారు.



# కెసిఆర్ రైతులకు ఏం చేశావ్ అని దశాబ్ది రైతు ఉత్సవాలు

**దాన్యం, మొక్కజొన్న ఇంకా పంట పొలాల్లోనే ఉండి పోవడం చాలా బాధాకరం**

**ఋణ మాఫీ లేదు, పండించిన పంటకు మద్దతు ధర లేదు**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

**చింతకాని, కెరటం న్యూస్**

చింతకాని మండలంలోని పాతర్ల పాడు గ్రామంలో దుర్గాప్రసాద్ గారు పర్యటించారు రైతులకు ఇచ్చిన మేనిఫెస్టో లో 1,00,000 రూపాయలు రుణ మాఫీ చేస్తామని చెప్పి,ఈరోజు వరకు కూడా రుణమాఫి చేయకుండా కాలయాపన చేస్తూ రైతులను మోసం చేయడాన్ని నిరసిస్తూ బ్యాంకులో రుణం ఉన్న రైతులు బ్యాంకు వివరాలు తెలిపి గ్రామంలో ఉన్న పోస్ట్ ఆఫీస్ నందు కేసీఆర్ గారికి పోస్ట్ చేశారు.. తెలంగాణలో దున్నేవాడికి భూమి కావాలని జరిగిన ఉద్యమాల నినాదాలను కాంగ్రెస్ ప్రభుత్వం చట్టాలుగా చేసిందని గుర్తు చేశారు, ఓట్ల కోసమే బిఆర్ఎస్ పార్టీ వాగ్దానాలు చేసింది, ధాన్యం కొనుగోలు చేసిన ప్రభుత్వం నెలలు గడిచినా డబ్బులు రావట్లేదని రైతులు తమ గోడును విన్నవించుకున్నారు, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు, అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు శాపంగా మారిన ధరణి రద్దు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి,చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, చింతకాని మండల కిసాన్ సెల్ అధ్యక్షులుకొప్పుల గోవిందరావు, పాతర్లపాడు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బొర్రా శేషగిరి, గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షులు మద్దిని నాగేశ్వరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపునకు విరాళం అందించిన బాల శ్రీ వల్లిక, నాగమల్లిక



## విజయవంతంగా జరిగిన మెగా మెడికల్ క్యాంపు

## ప్రభుత్వ రంగంలో వైద్యం సేవలను పెంచాలి

**- నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

విద్యా, వైద్యం రంగాలను పూర్తిగా ప్రభుత్వ పరం చేయాలని, ప్రధానంగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల సంఘం భారీగా పెంచాలని , రాబోయే కాలంలో ప్రతి నెలా ఒక ప్రత్యేకమైన హెల్త్ డాక్టర్ తో ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. శనివారం మంచికంటి భవన్ లో సీపీఐ (ఎం) పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం ( బీవీకే) ఆధ్వర్యంలో బిపి, షుగర్ మెడికల్ క్యాంపు విజయవంతం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన నున్నా నాగేశ్వరరావు మెడిసిన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఉచితంగా ఖమ్మం జిల్లాలో నడుస్తున్న ఏకైక మెడికల్ క్యాంపు ఇదే అని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ప్రతి మనిషి ఆరోగ్యంగా వుండాలంటే పౌష్టికాహారం అవసరం ఉందని, ఆరోగ్యకరమైన జీవితాలను ఇవ్వాలని బాధ్యత ప్రభుత్వానిదే అని తెలిపారు. క్యాన్సర్, హార్ట్ తదితర రోగాలు ఈమధ్య కాలంలో బాగా పెరిగాయి అని, వీటికి చికిత్స కోసం ప్రయివేటు ఆసుపత్రికి వెళితే ఆస్తులు అమ్ముకునే స్థితికి వచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మెడికల్ క్యాంపుకు ప్రముఖ డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు కుమార్తెలు బాల శ్రీ వల్లిక, మరియు నాగమల్లిక 15 వేలు విలువ చేసే మందులను సహాయం చేయడం పట్ల వారికి అభినందనలు నున్నా నాగేశ్వర్రావు తెలిపారు.ఈ సందర్భంగా కంటి పరిక్షలు, షుగర్, బిపి సేవలను ఉచితంగా నిర్వహించారు. అనంతరం బిపి షుగర్ కు నెలకు సరిపడా మందులు అందించారు.ప్రముఖ డాక్టర్ సి.భారవి, డాక్టర్ రావిళ్ళ రంజిత్, డాక్టర్ పి సుబ్బారావు , డాక్టర్ జెట్ల రంగారావు పేషెంట్లను పరీక్షించారు.నాయకులు వై.శ్రీనివాసరావు, సీపీఐ (ఎం) పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, సుబ్బారావు, పి.ఝాన్సీ, అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం , నర్రా రమేష్, కాంపాటి వెంకన్న, కళ్యాణం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# దశాబ్ది ఉత్సవాలు ముగిసేలోగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

## ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ముగిసేలోపే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో శనివారం ఏర్పాటు చేసిన ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. విధివిధానాలను ఖరారు చేసి అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకూ నియోజకవర్గాల వారీగా స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఎక్కడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపులు జరగకపోయినా... రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషి ఫలితంగా ఖమ్మం జర్నలిస్టులకు 23. 2 ఎకరాల ఎన్ఎస్పి స్థలాన్ని కేటాయించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి తదుపరి ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని కోరారు. జిల్లాలో మిగిలిన ఎమ్మెల్యేలు సైతం నియోజకవర్గాల్లో స్థలాలు ఇచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసరెడ్డి, కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు సాతుపాటి రామయ్య, జక్కంపూడి కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు వి. అంజయ్య, కె. శివారెడ్డి, ఎస్. కరుణాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో కొండూరి సుధాకర్ పరిచయ కార్యక్రమం



**తల్లాడ, కెరటం న్యూస్**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గ సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి కొండూరి సుధాకర్ శనివారం తల్లాడలో పర్యటించారు. పొంగులేటి ప్రధాన అనుచరుడు మువ్వా విజయ బాబుతో కలిసి ఆయన తల్లాడలో పలువురునీ పరిచయం చేసుకున్నారు. పొంగులేటి వర్గ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఎర్రి నరసింహారావు, గొడుగునూరి లక్ష్మారెడ్డితోపాటు తల్లాడ మండలంలోని ఇతర గ్రామాల నాయకులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొంగులేటి వెంట తాము ఉంటూ ప్రజలందరికీ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రి నరసింహారావు, గుమ్మా రోశయ్య గోవిందు శ్రీనివాసరావు, లక్ష్మారెడ్డి, షేక్ యాకుబ్ పాషా తదితర నాయకులను కలుసుకున్నారు.